## కిరికెటీయర్ వాత వ్యాధిచే బౌలు బౌటు అయెను



క్రమముగా కృషెన్ చే మళ్లీ ఫిట్ అయెను. రామలాల్ యొక్క యిన్నింగ్సు వాత బాధచే పాడాయెను. తీక్షణమైన నొప్పులు అతని కీళ్లను కండరములను బంధించినవి. వ్యాటు పట్టుట కూడ అతనికి కఠిన హింసాయెను. అందుకు మ్యాచునుండి మరలి పోవలసెను, తన కిరికెట్ జీవనము అంతమొందెనని తలచెను. అది చూసి, అతని యజమానుడు "ప్రతి ఎదయము కృషెన్ వాడిచూడు" మని మంచి సలహా యిచ్చెను.

అటుచేసిన మూడువారాలలో అనంతరము, రాంలాల్ ఒక ముఖ్యమైన పెద్ద మ్యాచునందు ఘనముగా అరవై కొట్టెను. ఇప్పు డతడు ఎన్నడు లేని ఫారములో వుండుటకు కృషెన్ యొక్క మేలు తలచును. ఏవిధమైన వాత వ్యాధికైనను, కీళ్ల యందు కండరములందు మూత్రసంబంధమైన ద్రావకము లుండుటయే ముఖ్య హేతువు. ఈ ద్రావకములు మూత్రాశయము ద్వారనే బయట ద్రోయగలము. మూత్రాశయము. పేగు వీటిని కడిగి, కూడ పెట్టబడిన అట్టి ద్రావకములను కృషెన్ బయటకు త్రోసి, వాటిని మళ్లీ ఏర్పడనట్లు జేయుటయే కృషెన్ యొక్క రహస్యము. ఈ నాడే కృషెన్ తెచ్చుకొంది. మందుల వ్యాపారు లందరివద్దనూ పసుపు రంగు కార్డుసలలో అమ్మబడు చున్నది.

వెల రూ. 1-10-0

మీరు కూడ ఆ

**కృషన్ సేవనానుభవము పొందుడు**



గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 375.

నిజాయితీ లావాదేవీలు. ఐటెమ్ నెం 7.

## గెలువండి - రు. 7,000.

(పూర్తిగా గ్యారంటీ చేయబడినది)

మొదటి బహుమతి ఆల్ కరెక్టు రు 5000

రెండవ బహుమతి ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు 2000.

ముగింపు తేది 23-7-49. ఫలితములు 4-8-49.

ప్రవేశరుసుము ఒక ఎంట్రీకి రు 1.

10

ఇచ్చట 4 గళ్లు గలవు 1 నుండి 4 వరకు మొత్తం 10 వచ్చునట్లు అంకెలను పేర్చుడు.

కరెక్టు సొల్యూషను మద్రాసు, రిలయన్సు బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో డిపాజిట్ చేయబడినది

మీ పేరు, అడ్రెసు ఇంగ్లీషులో విడి అక్షరములలో వ్రాసి తెల్లకాగితముపై ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. మనియార్డరు రశీదులు లేదా ఇండియన్ పోస్టలు ఆర్డరులు మీ ఎంట్రీలతో జతపర్చవలెను అన్నివిషయములలోను మేనేజరు తీర్పు ఖాయము. న్యాయబద్ధమైనది కాంపిటీషనుకు సంబంధించిన ఉత్తరములు అనుమతించబడవు. కరక్టు సొల్యూషనుకు ప్రైజులిస్తును మీ రుసుముతోపాటు 4 అణాలు చేర్చండి.

మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రసుకు పంపవలెను.

కాంపిటీషన్ నెం, 7

**గోల్డు డిగ్గర్ (ఎ. పి.)**

9 శంభుదాస్ స్ట్రీట్, మద్రాసు 1.



"ఎనాసిన్" అనగా ఏమి?

ANACIN TRADE MARK REGISTERED

ఎనాసిన్

ట్రేడ్ మార్కు రిజిస్టరు కాబడినది

"ఎనాసిన్" మారుపేరుతో వ్యవహరించు ఆస్పిరిన్ మాత్రము కాదు. ఫెనాసిటిన్, కెఫీన్, క్వినైన్, ఆస్పిరిన్—ఈ నాల్గు ఔషధములు శాస్త్రీయముగా, పూర్తిగ శోధింపబడిన పరిమాణములలో కలపబడినవి.

"ఎనాసిన్" బిళ్లలో సరియగు మోతాదులలో చేర్చబడిన ఔషధములే దీని గుణమునకు కారణము ఈ నాల్గుమందుల సమ్మేళనము ఒకే సారి పనిచేయుటవలన, తలనొప్పులు, రొంప, జ్వరములు, పళ్ళనొప్పి, ముఖమందలి నరముల బాధలు వాటితో బాధపడువారికి త్వరగా ఉపశాంతి నిచ్చును ఈ "సహకారగుణము" వలన నరముల తీవ్రతకు విశ్రాంతికల్గి, ఆరోగ్యాను భవము కలుగును

"ఎనాసిన్" రుజువుచేయబడిన నివారణి చాల సంవత్సరములనుండి, ప్రపంచమంతటను ఆస్పత్రులలోను, శస్త్రశాలలలోను, దంత వైద్యులచేతను ఉపయోగింపబడుచుండుటచే "ఎనాసిన్" యొక్క ఉత్కృష్టతకు వేరే సిఫార్సులు అనవసరము. అందుచే, మేము అతి నమ్మకముతో ఈ ఆశ్చర్యకరమైన బిళ్ళను ప్రజలందరికి 2, 12, 50 బిళ్లలుగల పొట్లములలో అందుబాటు చేయుచున్నాము.

"ఎనాసిన్" గుండెకుహానిచేయదు. మరియుకడుపును తారుమారు చేయదు.

మీ ఊరి దుకాణమునకువెళ్లి, 'ఎనాసిన్' జూడీచూసి, అపుపరమదినచో కొనిపించుము

ఇండియాలో తయారుచేయువారు

జియోఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ

వైట్‌హాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్కు, యు ఎస్ ఏ నుండి లైసెన్సు పొందబడినది






మద్రాసు ఏజంట్లు :కోర్ అండ్ కో, 2 తంబుచెట్టివీధి, మద్రాసు 1.

మద్రాసు స్టాకిస్టులు.- ఎం. సి. దలాల్, 100, నైనియప్పనాయక్ వీధి జి టి మద్రాసు


# గుబుజనోగూ పిబిచుకగూ

## కాగితం పడవ

పొద్దుటికుదీ నోరుమని వర్షం కురిసింది గొండాలతో నుమ్మరించినట్లు పెద్ద ధారగా వానకురిసి నిముషాల్లో ఎక్కడ చూసినా చిన్న చిన్న కాలవలు జలజల పారుతున్నాయి. "వర్షం ఏ మధ్యాన్నం దాకానో కురుస్తుందేమో, దర్జాగా బడి ఎగగొట్టవచ్చు," అనుకున్నాడు రామ్మూర్తి. కాని వర్షవాన కసిగొద్దీ ఆగిపోయినట్టు తొమ్మిదిన్నరకల్లా ఏడేనుని ఆగిపోయింది ఇక చేసేదిలేక సంచీబుజాన వేసుకుని బడికి బయలుదేరాడు రామ్మూర్తి.

ఇల్లుదాటి ఫర్లాంగు వెళ్లాడో లేదో, ఒక చక్కనిపిల్ల కాలవ జలజలా సంగీతం లాగా మోతచేస్తూ, పారుతున్నది. రామ్మూర్తి వంటనే సంచీతీసి నోటు బుక్కులోని కాగితం చింపి ఒక కాగితం పడవ తయారుచేశాడు. దాన్ని కాలవలో వదలి పెట్టాడు. అది పెల్లిగా, హాయిగా, ఉయ్యాలలూగుతూ, దూర దూరంగా పోయింది. నీళ్ల మధ్య ఒయ్యారంగా మునుగుతూ, తేలుతూ ఈతికొట్టే తెల్లటిబాతు లాగా కాగితంపడవ పోయింది. అల్లా పోయి, పోయి, పోయి

పడవ ఒక పెద్ద ద్వీపానికి కొట్టుకుంది. రామ్మూర్తి పడవదిగి ద్వీపంలోకి వెళ్ళాడు. అక్కడ మనుష్య సంచారాలేవీ లేవు. రకరకాలచెట్లు, చెట్లమీద పక్షులూ, చెట్ల మధ్య జంతువులు ఉన్నాయి రామ్మూర్తి ధైర్యంగా ఇంకాలోపలికి వెళ్ళాడు. వెళ్ళగా, వెళ్లగా, ఒక పెద్ద బంగారు మేడ కనిపించింది. రామ్మూర్తి మేడదగ్గరకు వెళ్లి,

"ఈ మేడలో ఎవరున్నారు?" అని కేకేశాడు.

"ఎవరాపిలిచేది?" అంటూ బంగారు బొమ్మలాంటి ఒక అందమైన కన్య మేడపైన కిటికీ తెరవొత్తిగించి పలికింది.

"నేను సింహళదేశపు రాజుకుమారుణ్ణి" అన్నాడు రామ్మూర్తి

"నువు రాజకుమారుడివా? అదేమిటి చేతులో పలకా, బలపం? ఆ చిరిగిన చొక్కా ఏమిటి?" అన్నదిఆకన్య నవ్వుతూ.

"ఇది పలకకాదు, డాలు ఇది బలపం కాదు కత్తి. ఇది పట్టు చొక్కా." అన్నాడు రామ్మూర్తి.

"ఓహో, అల్లాగా సరే నువ్వు మేడ మీదికి రావచ్చును," అన్నదాపిల్ల.

రామ్మూర్తి మేడమీదకు వెళ్లాడు. ఇల్లంతా ధగధగ మెరసిపోతున్నది ఎక్కడచూసినా బంగారపు వస్తువులే. బంగారు మంచాలు, పీటలు, ఉయ్యాలలు, దీపాలు ఆఖరికి బట్టలుకూడా బంగారంతో నేసినవే. ఆ అమ్మాయి ఒకరత్నాల సింహాసనంమీద కూర్చున్నది రామ్మూర్తివెళ్లి ఎదట నిలబడ్డాడు. ఆ మెవళ్లుకూడా బంగారుచాయలో మెరసిపోతున్నది.

"నీపేరేమిటి కన్యా!" అని రామ్మూర్తి అడిగాడు

"నాపేరు హేమాంగి. ఈ లంక పేరు హేమద్వీపం. దీనికి నేను మహారాణిని. నారాజ్యానికి ఏంపని మీద నువ్వు వచ్చావు?" అని హేమాంగి అడిగింది.

"నేను ఇక్కడికి ఆరులక్షల యోజనాల దూరంలోవున్న మణిద్వీపాన్ని జయించాను అక్కడినుంచి మణులు, రత్నాలు అనేకం నాపడవలో వేసుకొని సింహళదేశం పోతూ యీ ద్వీపానికి వచ్చాను. నువ్వు మహారాణివైతే నీ ప్రజలేరి?" అని అడిగాడు రామ్మూర్తి.

"అహ్హహ్హా" అని హేమాంగి అట్టహాసంగా నవ్వింది.

"ఇదిగో యీ వుంగరం వేలికి పెట్టుకుని చూడు. నీకు కనిపిస్తారు" అన్నది హేమాంగి రామ్మూర్తి వుంగరాన్ని వేలికి పెట్టుకున్నాడు. పెట్టుకునీ పెట్టుకోగానే రామ్మూర్తి గాడిదపోతూడు అప్పుడతనికి చుట్టూ తన మల్లేనే వోలెడు గాడిదలు కనిపించాయి. హేమాంగి వికృతంగా నవ్వుతూ కింతలు కొడుతూ పక్కన వున్న ఒక బంగారపు కొరడా తీసుకొని గాడిదల నన్నింటిని ఒక్క సారి కొట్టింది. అదృష్టం వల్ల రామ్మూర్తికి మాత్రం దెబ్బ తగలలేదు. తరవాత హేమాంగి గడికి తాళంపెట్టి వెళ్లిపోయింది.

గాడిదలన్నీ దిగాలుపడి నుంచున్నాయి. రామ్మూర్తి "ఏమిటీ అన్యాయం?" అని అరిచాడు.

"హుష్, అరవకు. అది మళ్లీ వచ్చి కొడుతుంది." అన్నాయి గాడిదలు.

"అది ఎవరసలు" అన్నాడు రామ్మూర్తి.

"అది ఒక భూతం. దాని పేరు హేమాంగి కాదు, ఘూమాంగి. మేమంతా నీలాగే రాజకుమారులమే. పొరబాటున ఈ ద్వీపానికి వచ్చి ఈ రాక్షసి చేతులో చిక్కాము. అది తనకి మనిషి మాంసంపై బుద్ధి పోయినప్పుడల్లా మాలో ఒక్కొక్కళ్లను సంచుకుని తింటుంది." అని అందరిలోకి పెద్ద గాడిద ఏడుస్తూ చెప్పింది.

రామ్మూర్తి మంచిధైర్యం గలవాడు. అతనికి ఘూమాంగి మీద పట్టరానంత కోపం వచ్చింది. ఏమైనాసరే, ఈ రాజకుమారుల్ని విడిపించాలనుకున్నాడు.

అందరినీ వీపు మీద తట్టి, "మీకేమీభయం లేదు, నేను రక్షిస్తాను." అన్నాడు.

కాని రక్షించటమెల్లాగో ఎంతాలోచించినా రామ్మూర్తికి తోచలేదు. అటు చూశాడు, ఇటు చూశాడు. గోడకి కన్నాలున్నాయేమో నని చూశాడు. కాని గోడ అంతా బంగారంతో కట్టింది కనక చాల గట్టిగా వుంది. చివరికేమీ తోచక వెనిగోక్కున్నాడు, మందిరి కాలితో. అప్పుడు వేలికి ఇందాక ఘూమాంగి ఇచ్చిన ఉంగరం కనిపించింది. ఘూమాంగి వెళ్లిపోతూ, ఉంగరం తీసుకు వెళ్లడం మరచిపోయింది.

ఉంగరానికి ఒక వేపు వజ్రపు పొడితో "నెత్తి మొట్టు" అని రెండోవేపు "నేల కొట్టు" అని అక్షరాలు చెక్కివున్నాయి. "ఆ, దొరికిందిరా రహస్యం" అనుకున్నాడు. "నెత్తి మొట్టు" అనే అక్షరాలతో తన నెత్తిమీద మొట్టుకున్నాడు. వెంటనే తను మామూలు మనిషైపోయాడు. తరవాత ఆ గాడిదల నెత్తులమీద వరసగా మొట్టుకుంటూ వెళ్ళాడు. అందరూ చక్కని రాజకుమారులుగా మారిపోయారు.

తరవాత "నేల కొట్టు" అనే అక్షరాలతో నేలమీద కొట్టాడు. ఒక చిన్న రంధ్రం ఏర్పడింది. ఉంగరంతో కొడుతూ క్రమంగా ఆ రంధ్రాన్ని పెద్ద సొరంగం చేశాడు. అప్పుడు రాజకుమారు లందర్నీ పిలిచి ఆ సొరంగంలోనుంచి పారిపోదామని చెప్పాడు. అందరూ సంతోషంతో ఆ సొరంగంద్వారా ద్వీపం చివ్వరికి చేరుకున్నారు. అక్కడ రామ్మూర్తి కాగితం పడవ సిద్ధంగా వున్నది. రాజకుమారులందరూ పడవలో కెక్కారు. తనుకూడా ఎక్కుదామని రామ్మూర్తి ఎక్కబోతుండగా "బరేయ్ వెధవా!" అని కేక వినిపించింది. "బాబాయ్ ఇంకేముంది, రాక్షసే వచ్చేస్తోంది" అని అనుకుంటుండగా ఎవరో రామ్మూర్తి జుట్టు పట్టుకులాగారు.....

* * * * * *

రామ్మూర్తి గజగజ వణికిపోతూ, వెనక్కి తిరిగి చూశాడు. వెనకాల చలపతి మామయ్య నుంచుని వున్నాడు. "ఓరి వెధవా! పదిన్నరఅయినా ఇంకా బళ్లోకి వెళ్లలేదేమిరా!" అని మామయ్య రామ్మూర్తిని రెండు అంటించాడు. తీరా చూస్తే తనింకా వానకాలవదగ్గిర కూర్చుని తన కాగితం పడవవెళ్ళిన వేపుకే చూస్తూ వున్నాడు. ఇందాకటి వానకాలవ ఇప్పుడు ఇంకిపోయింది. తన కాగితం పడవకూడా ఏమైపోయిందో కనిపించలేదు. అప్పుడు రామ్మూర్తి తన ఊహతో అల్లిన కథ లోంచి తెప్పరిల్లి పరుగెత్తుకుంటూ బడికి పోయాడు.



ఇంగ్లాండు పల్లెప్రాంతాలలో క్రికెట్ క్రీడ.

బాలగేయం

## చందమామ

నండూరి రామమోహనరావు

అందమైన చందమామ
అందరాని చందమామ
అమ్మా! నా చేతిలోని
అద్దములో చిక్కినాడె!

గున్నమావి కొమ్మల్లో
సన్నజాజి రెమ్మల్లో
నక్కి నక్కి దొంగల్లే
నన్నుచూసి నవ్వినాడె!
అమ్మా, ఓ అమ్మా!

రెక్కలు నా కుంటేనా,
ఒక్క ఎగురు ఎగిరిపోన?
నెలవంకతో ఆటలాడి
నీ వొడికే తిరిగిరాన?
అమ్మా, ఓ అమ్మా!

లెక్కలేని చుక్కలకీ
చక్రవర్తి చందమామ,
నీలి నీలి మబ్బులలో
లేలిపోవు చందమామ,
అందాలా చందమామ,
ఆకాశపు చందమామ
నా కెల్లా మేనమామ
అయ్యాడో చెప్పవుటే,
అమ్మా, ఓ అమ్మా!

# గ్రంథపరిచయము

## భారత కార్మిక వార్షిక నివేదిక

[Indian Labour Year Book]

ద్వితీయ సంపుటం 1947–48

సంపాదన: భారతప్రభుత్వ కార్మిక మండలి ప్రచురణ మానేజర్, ప్రభుత్వ ప్రచురణలు, సివిల్ లైన్సు, ఢిల్లీ మూల్యం రు. 5-12-0

ఈ సంపుటిలో కార్మికసమస్యలూ, వాటి పరిష్కారాలకు కాంగ్రెస్ ప్రభుత్వము తీసుకున్న వివిధ చర్యలూ వాటి పర్యవసానాల వివరాలూ విపులంగా గ్రంథస్థం చేయబడివున్నయ్. అనేక లెక్కల వివరాలుకూడా ఉటంకించబడివున్నయ్

ఈ ద్వితీయ సంపుటి 1947 అక్టోబర్ 15 వ తేదీనుంచి, 1948 సెప్టెంబర్ 1 వ తేదీవరకూ భారత కార్మికచరిత్రయొక్క సమగ్ర సమీక్షగా ఉపకరించుచున్నది.

ఇందులో మొత్తం 14 అధ్యాయాలూ, 5 ఇతర అనుబంధాలూ వున్నయ్. ఉద్యోగసమస్యకు సంబంధించిన ప్రథమాధ్యాయంలో, పారిశ్రామికరంగంలోని వివిధ కార్మికవర్గాలలోనూ గల ఉద్యోగలబ్ధి శిక్షణావకాశాలకు సంబంధించిన అనేక లెక్కల వివరాలు ఇవ్వబడినై.

కార్మికశాసనాల అధ్యాయంలో ప్రతి శాసనాన్నీ అమల్లోకి తేవలసి రావటానికి కారణాలు గత చరిత్రా, సంక్షిప్తంగా వివరించబడివుంది శాసనాలలోని ప్రధాన హంశాలుకూడా ఉటంకించబడినై.

కార్మికజీవన భృతుల అధ్యాయంలో, వివిధ పరిశ్రమలలో ప్రస్తుతమున జీవన భృతుల వివరాలూ, అడ్జూడికేటర్ల నిఫారసులూ, అవార్డులూ మొదలైన వివరాలన్నీ వున్నయ్. మొత్తంమీద ఈ సంపుటితో మొదటి సంపుటాన్నికూడా జత చేసుకుంటే, కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులకు చేసిన ఉపకారాపకారాలను అవగతం చేసుకోవటానికి బాగా ఉపకరించుతుంది.

## తెలుగువ్రాతప్రతుల జాబితా

(సంపుటం XI : వైద్యశాస్త్రం)

ప్రచురణ: మద్రాసుప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథభాండాగారం. మూల్యం: 6-8-0.

ఇది మద్రాసుప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథ భాండాగారంలో, వైద్యశాస్త్రానికి సంబంధించివున్న, పురాతన తెనుగు లిఖిత గ్రంథాలజాబితా. ఆయా గ్రంథాలలోని కొన్నికొన్ని భాగాలు మచ్చుకుగాను ఈ జాబితాలో యెత్తివూపించారు. ఇందువల్ల ఆ పాతగ్రంథాలను తిలకించాలనే ఉత్సాహం కలుగుతున్నది. గ్రంథం వైద్యశాస్త్రంలో అభిలాషకలవారికి ఉపయోగకారిగానే వున్నది

అయితే, రాయల్ సైజులో 80 పేజీలకు మించని యీ గ్రంథానికి రు 6-8-0 ఖరీదు పెట్టడం చాలా అక్రమంగా వుంది. దీనివల్ల ఈ ప్రచురణ సామాన్య పాఠకులకు అందుబాటు లేకుండా పోతున్నది

* * *

## నాటి చేనేత-నేటి యంత్రం

రచయిత:- శ్రీ కోనరికి వెంకట సుబ్బారావు. ప్రకాశకులు.-అణుమల్లి పేట చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘం, అణుమల్లి పేట, పేట పోస్టు, గుంటూరుజిల్లా వెల:- 6 రూపాయలు.

ఈ పుస్తకంలో భారతదేశపు చేనేత పరిశ్రమ ప్రాచీనోన్నత్యము, పరదేశాల దిగుమతి శాసనాలవల్లనూ, మరమగ్గాలు కనిపెట్టటంతోనూ ఎట్లా అది చీతికిపోయిందీ వర్ణించబడినది ఈస్టిండియా కంపెనివారు మనచేనేత కార్మికుల నిపుణతకు తట్టుకోలేక పెట్టినకష్టములు, చేసినదోపిడీ మొదలైనవాటిపైనం ఇందులో వివరించబడ్డది 1905 సం॥ నాటికి దేశంలో 60 లక్షల చేముగ్గాలుంటే ఇప్పుడు 25 లక్షలు మాత్రమేవున్నవి. 1911 మొదలుకుని 1931 వరకు దేశంలో యంత్రాగారాలు పెరగటంవల్ల 7కోట్లమంది నిరుద్యోగులైనారు. అనేకమంది చేనేతకార్మికులు మగ్గాలు వదులుకొని బట్టలూనుకోటానికి వెళ్ళవలసి వచ్చింది ఇటువంటి ఉదాహరణలతో గ్రంథకర్త పరిశ్రమల్లో యంత్రాలు ప్రవేశించినతరువాత పరిశ్రమలు పెట్టబడి దారులవశమై శ్రామికుల ఆస్తిని నిరుపయోగంచేసినదని నిరూపిస్తున్నాడు.

'కారల్ మార్క్సు యంత్రాలను సమాజపరం చేయమన్నాడు. గాంధీజీ సులభతరం చేయమన్నాడు ఉత్పత్తి సాధనాలు సమాజపరం చెయ్యటంతో ఆస్తిమీదిహక్కు కార్మికులచేతిలోకి వెళ్లటంనిజమేకాని యంత్రాల పరిమాణం మేనేజరుకు సంపూర్ణమైన అధికారాన్ని కల్పిస్తుంది గాంధీజీ యంత్రములను తీవ్రంగా విమర్శిస్తున్నప్పటికీ ఎంతవరకు హద్దో అంతవరకే విమర్శిస్తున్నాడు" అన్న వాక్యాలు రచయిత ఆశయాలను చాటుతున్నవి.

* * *

## శ్రీ రంగేశ శతకము

రచన: శ్రీ పల్లా జగ్గయ్యకవిగారు విజయనగరం. ప్రచురణ: రచయిత, విజయనగరం. వెల తెలియదు.

## ఉచితము

ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం 555-డి. దీనిలోకు వాడడంవల్ల నెరసిన కురులు శాశ్వతంగా నల్లపడతాయి జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిడుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. బద్దతలను నివారించును మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసనకలది ఒక సీసాపెల రు 2-12-0 లు. పూర్తి కోర్సు మూడు సీసాలు రు 6-8-0 లు. ఈ మానెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోపాటు ఒక ఫ్యాన్సీ రిస్టువాచ్ (10 సంవత్సరాలు గ్యారంటీ చెయ్యబడింది.) ఒక లండన్ న్యూగోల్డు ఉంగరం ఉచితంగా ఇవ్వనానికి నిశ్చయించాము.

షరా: సరకు నచ్చకపోతే ధర పూర్తిగా వాపసు చేస్తాము మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజీ ఉచితం. పైగా నాణ్యగల ఉంగరాలు. 4 గడియారాలుకూడా ఉచితంగా వస్తాయి వెంటనే త్వరపడండి. ఈ అవకాశం మించితే మళ్లీరాదు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం ఒరవండి

LONDON COMMERCIAL CO.

P B 2 (A.P M) AMRITSAR.



క్రికెశ్ స్నానమునకు ముందే వెరసిన వెంట్రుకలను శాశ్వతంగా నల్లపరచును. తల నూనెమాదిరి వాడుము ఇండియా అంతట ప్రశంసగాంచినది. సాధారణం రు. 3-8-0 మేలు రకము రు. 5/- Herbal Products Kalna, West Bengal.



సుధాచంద్రిక

అన్ని శగలకు ఒక్కరోజులో గుణము

క్షీరసముద్రం ఫార్మసీ

రాజమండ్రి